

ట్రెజరీ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-రాయచోటి

ఎపి ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సర్వీసెస్ అసో సియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నిక ఆదివారం రాయచోటిలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు జి.రవికుమార్ సమక్షంలో ఎన్నిక నిర్వ హించారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్.గోపాల్, అసోసియేట్ అధ్యక్షునిగా పి.వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా యన్.నగేష్, బి.చంద్ర, కె.ఉమాబాయి, సెక్రెటరీగా ఓ.సాయికుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా షేక్. సాదక్‌బాషా, జాయింట్ సెక్రెటరీగా సి.శ్రీనివాసులు, టీ. చంద్రమోహన్ బాబు, జి.సుజిత, ట్రెజరర్‌గా యం.ఉమాశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జె.ప్రభుదాసు, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా కెవి. సురేష్ బాబు, అబ్జర్వర్ అధికారిగా కె.వి.అనిల్‌కుమార్ ఎన్నికలను నిర్వహించారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ప్రభుత్వాస్పత్రిని నిర్వీర్యం చేస్తే సహించం

- బదిలీ చేసిన సిబ్బందిని తిరిగి నియమించాలి
- ప్రజా సంఘాల ఆందోళన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె సర్వజన బోధనాసుపత్రిని నిర్వీర్యం చేస్తే సహించబోమని ప్రజాసంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న 44 మంది వైద్యులు, 24 మంది స్టాఫ్ నర్స్ లను బదిలీ చేయడంతో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి ప్రయివేట్ పరం కాబోతోందన్న పుకార్లు చక్కర్లు కొట్టాయి. దీంతో ప్రజా సంఘాల ప్రతినిధులైన సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, ఐటియుసి కృష్ణమూర్తి, హెల్పింగ్ మైండ్స్ అబూబకర్ సిద్దిక్, బిఎస్‌పి బందెల గౌతమ్ కుమార్ మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిని యధావిధిగా ప్రభుత్వమే నిర్వహించాలని, ఇక్కడ విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన వైద్యులు, వైద్య సిబ్బందిని తిరిగి ఇక్కడికే రప్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రి గత వందేళ్లుగా ఎంతో మంది పేద రోగులకు వైద్య చికిత్సలు అందించి చరిత్రలో నిలిచిపోం యిందన్నారు. పీలేరు, తంబళ్లపల్లి, పుంగనూరు నియోజకవర్గ ప్రజలతో పాటు కర్ణాటక ప్రాంత ప్రజలు కూడా ఇక్కడికే వచ్చి వైద్యం చేయిం చుకుంటారన్నారు. రోజుకు 1,200 నుంచి 1,500 మంది రోగులు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రభుత్వ ఆస్పత్రిని గతంలో జిల్లా ఆసుపత్రిగా, తర్వాత రోజుల్లో సర్వజన బోధనాసుపత్రిగా చేయ డంతో ప్రజలందరూ హర్షించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైద్యశాలకు గ్రహణం పట్టిందని, ఇక్కడున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రయివేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ క్రమంలోనే పెద్ద ఎత్తున 44 మంది వైద్యులను బదిలీ చేయడం, ఇటీవల మరో 24 మంది స్టాఫ్ నర్స్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులివ్వడం ఇందుకు బలం చేకూర్చు తోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని ప్రైవేటుపరం చేయను ఃన్నారన్న పుకార్లు రావడం, దీనికి ఊతమిస్తూ వైద్యులు, వైద్య సిబ్బందిని ఇక్కడ నుంచి తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పిహెచ్‌సిలను సైతం నిర్వీర్యం చేసే విధంగా డిప్యూటీ డిఎంహెచ్ఒ కార్యాలయాన్ని కుప్పంకు తరలించారంటే ప్రభుత్వ వైద్యం పై ఎంత కుట్ర జరుగుతోందో అర్థం అవుతోందన్నారు. ఇప్పటికే ప్రయివేట్ ఆస్పత్రుల్లో పేదలను వివిధ రకాల పరీక్షల పేరిట దోచుకుంటున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అండగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి కూడా ప్రయివేట్ పరమైతే ఇక సామాన్యుడు వైద్యం చేసుకునే పరిస్థితి ఉండదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని సర్వజన బోధన ఆసుపత్రి గానే ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వా స్పత్రిని కాపాడుకునేందుకు ప్రజలందరూ తరలిరా వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు హరీంద్రనాథ్ శర్మ, నాగరాజు, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల సభ్యులు

మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యా లయానికి ఐసిఐసిఐ బ్యాంకు వారు వితరణ చేసిన ఐదు ఎలక్ట్రిక్ ఆటోలను మంత్రి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాయచోటి మునిసిపాలిటీ అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రతి వీధికి ఆటోలను పంపి చెత్త సేకరించి పట్టణాన్ని చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పట్టణంలోని ఐసిఐసిఐ బ్యాంక్ వారు రూ.48 లక్షలు విలువచేసే ఐదు ఎలక్ట్రిక్ ఆటోలను మున్సిపాలిటీ అభివృద్ధికి వితరణ చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాబోయే రోజులలో రాయచోటి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంకు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల షెడ్లు ప్రారంభం..

మండల పరిధిలోని గుంటి మడుగులో నూతనంగా ఏర్పాటుచేసిన మూడు పశువుల షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమం కోసం పశువుల షెడ్లను మంజూరు చేసిందని పేర్కొన్నారు.పాడి రైతులు పశువుల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కువమంది పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తు న్నారని పాడి పరిశ్రమ అభివృద్ధికి పశుసంవర్ధక శాఖ అధికారులు బాగా పనిచేయాలని తెలిపారు. పశు వుల షెడ్లు నిర్మించడం వల్ల ఎండాకాలం, వానా కాలంలో పశువుల సంరక్షణకు ఈ షెడ్లు ఎంతగానో ఉప యోగపడతాయన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభించిన మంత్రి 'మండిపల్లి'

పట్టణంలోని గాలివీడు రోడ్డు ఎగువ అబ్బవరం, అర్చన విద్యాసంస్థల యందు మన ఊరు - మన సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ డాక్టర్ పి.మదన మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎడ్ల బండలాగుడు పోటీలను నిర్వహించడం ఎంతో శుభప్రదమన్నారు. ఈ పోటీలలో ఒంగో లు జాతి ఎడ్లు కూడా పాల్గొనడం జరిగిందని గెలుపొందిన ఎడ్ల యజమా నులకు మంత్రి చేతుల బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో మొదటి బహుమతి రూ. 50 వేలు, రెండవ బహుమతి రూ.40 వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు, నాల్గవ బహుమతిగా రూ.20 వేలు, 5వ బహుమతిగా రూ.10వేలు నగదును అందించినట్లు తెలిపారు. పోటీలలో పాల్గొన్న ఎద్దుల పోషకులకు ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఇచ్చినట్లు తెలిపారు. సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన బండలాగుడు పోటీలను రైతులు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి 'మండిపల్లి'

ప్రీమియర్ లీగ్-3 విజేత చింతకాయలపల్లి జట్టు



ట్రోఫీతో చింతకాయలపల్లె జట్టు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్‌వి.రమణ సహకారంతో గత నెల డిసెంబర్ 15న నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యంచే ప్రారంభించబడి సుమారు నెలరోజుల పాటు జరిగిన గీతాంజలి ప్రీమియర్ లీగ్-3 క్రికెట్ పోటీలలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చింతకాయలపల్లె జట్టు విజేతగా నిలిచింది. చింతకాయలపల్లి, వెంకట రాజంపేట జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో చింతకాయలపల్లె జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్‌పి ఎన్.సుధాకర్ పాల్గొని మాట్లాడారు. టోర్నమెంట్లో 39 జట్లు పాల్గొని సుమారు నెలరోజులు పాటు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోటీలను సజావుగా నడిపిన ఆర్గనైజర్ లను కొనియాడారు. బాల్యంలో తాను క్రికెట్ ఆడేవాడని, వికెట్ కీపర్‌గా ఉంటూ ఆల్ రౌండ్ ప్రదర్శన చేసేవాడని తన బాల్యం గుర్తుచేసుకున్నారు. ఫైనల్ మ్యాచ్ కామెంట్రీగా టిడిపి లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ వ్యవహరించారు. ఎస్‌వి.రమణ ఆర్థిక సహకారంతో ప్రథమ బహుమతిగా రూ.50 వేలు నగదు, ట్రోఫీ ని చింతకాయలపల్లె జట్టుక, రన్నర్స్ గా నిలిచిన వెంకటరాజుంపేట జట్టుకు సంభావు వినయ్ ఆర్థిక సహకారంతో రూ.30 వేలు నగదు, టిడిపి నాయకులు చెంగల్రాయుడు సహకారంతో తృతీయ బహుమతిని భువనగిరిపల్లె జట్టుకు రూ.30 వేలు నగదును డిఎస్‌పి అందించారు. కార్యక్రమంలో నేషనల్ వాలీబాల్ కోచ్ షామీర్‌బాషా, టిడిపి నాయకులు నాగినేని నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు నాయుడు, నామా హరి, రమణ నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, వెంకటసుబ్బయ్య, వెంకటస్వామి, తోట రామయ్య, ఉద్దండం సుధాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చొప్పా అభిషేక్ రెడ్డి

క్రీడలు ఐకమత్యాన్ని చాటుతాయి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

క్రీడలు ఐకమత్యాన్ని చాటుతాయని అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సలర్ చొప్పా అభిషేక్‌రెడ్డి, చొప్పా అభినవ్ పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నమాచార్య యూనివర్సిటీ క్రీడా మైదానంలో ఆదివారం రాజంపేట ,నందలూరు మండల విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రో-చాన్సలర్ మాట్లాడుతూ, సంస్కృతి, క్రీడలు మన జీవన విధానానికి మేళవింపు కావాలన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలో శారీరక ధృడత్వం, స్ఫూర్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు, పండుగలు రెండూ వ్యక్తుల మధ్య స్నేహాన్ని మరియు బంధాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించడానికి కృషి చేసిన ఇవెంట్ మేనేజర్లు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగముని, డాక్టర్ కిషోర్ కుమార్, ఎన్.కె.దినేష్, ఎస్.సయ్యపుల్ల సేవలను ప్రో-చాన్సలర్ ప్రశంసించారు. మొత్తం 12 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ ద్వారా విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవడమే కాకుండా, శారీరక ధృఢత్వాన్ని పెంపొం దించుకోవచ్చునన్నారు. విశ్వవిద్యాలయం మైదానం క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించిందని, కార్యక్రమం విజయవంతంగా కొనసాగడానికి సహకరించిన అన్నమాచార్య విశ్వవిద్యాలయం అధికారులను, నిర్వాహకులను అభినందించారు.

అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి-రాయచోటి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్రమంత్రి మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి హేళనగా మాట్లాడారని అన్నారు. అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారని అన్నారు. భారత రాజ్యాంగం రాసింది అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం నేటికీ మనకు శాసనమని అన్నారు. మన ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రజలు సమానంగా, స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నామని తెలిపారు. అంటరానితనం నిర్మూలనపై అంబేద్కర్ జీవితకాలం పోరాటం చేశారని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ జపం చేస్తుందన్నారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ అమీర్, సల్మాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్సూర్ అలీఖాన్, దర్బార్‌బాషా, చెన్న కృష్ణ, మంజునాథ,బాబా సర్దార్, మహమ్మద్ రఫీ, రియాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అండర్-14 క్రికెట్ రాష్ట్ర జట్టుకు క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అండర్-14 రాష్ట్ర క్రికెట్ జట్టుకు ముగ్గురు మదనపల్లె క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్-14 స్టేట్ ప్రాబబుల్స్ టోర్నీ డిసెంబర్ 12 న విశాఖపట్నంలో నిర్వహించారు. ఆ స్టేట్ ప్రాబబుల్స్‌లో మదనపల్లె క్రికెట్ అకాడమీ, కెఎస్ఎస్ బి క్లబ్‌కు చెందిన ముగ్గురు క్రీడాకారులు కనబరిచిన ప్రతిభ ను గుర్తించారు. ప్రతిభ కనబర్చిన పి. హితేష్, ఎస్ఎండి శారీక్ అక్తర్, జి తేజేష్ రాష్ట్ర జట్టుకు ఎంపిక అయినట్టు కెఎస్ఎస్ బి క్రికెట్ క్లబ్ సెక్రటరీ ఖాదర్ బాబా, కోచ్ లు జనార్దన్, శివప్రసాద్ లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జనవరి 27 నుండి పాండిచ్చేరి లో జరిగే సౌత్ ఇండియా అంతర్రాష్ట్ర టోర్ని లో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మదనపల్లి నుంచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనందుకు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతపురంపై చిత్తూరు జట్టు విజయం

ఃప్రజాశక్తి - కడప

కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) అండర్- 12 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా చివరి రోజు ఆదివారం వైఎస్ రాజారెడ్డి ఏసి ఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో అనంతపురం జట్టుపై ఐదు వికెట్ల తేడాతో చిత్తూరు జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు 35.0 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. ఆ జట్టులోన హేమ చంద్ర నాయక్ 47 పరుగులు చేశాడు. చిత్తూరు జట్టులోని మోహిత్ సాయి మూడు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 127 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన చిత్తూరు జట్టు 23.3 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసి ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో కడప పై 9 వికెట్ల తేడాతో నెల్లూరు జట్టు ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన కడప జట్టు 35.0 ఓవర్లలో రెండు వికెట్లు నష్టానికి 209 పరుగులు చేసింది. ఆ జట్టులోని యోగాంజనేయులు 52 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టులోని సమీర్ ఒక వికెట్ తీసుకున్నాడు. అనంతరం 210 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 34.1 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 210 పరుగులు చేసి 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ జట్టులోని మౌనిష్ 96, సోహన్ లతీక్ 58 పరుగులు చేశారు. కడప జట్టులోని తాహీర్ ఒక వికెట్ తీసుకున్నాడు.



తలపడుతున్న చిత్తూరు, అనంతపురం జట్లు

ఆర్‌టిసి ప్రయాణమే సురక్షితం

జిల్లా ప్రజా రవాణా అధికారి రాము

ముఖా ముఖి..



ప్రజాశక్తి - రాయచోటి

ఆర్‌టిసి ప్రయాణమే సురక్షితమని జిల్లా రవాణా ప్రజా రవాణా అధికారి పి. రాము పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ప్రయాణకులందరికీ అందుబాటులో ఉండి జిల్లాలో ఆర్‌టిసి డిపో వివరాలు, ఆదాయం ఎలా పొందాలో, సంక్రాంతికి స్పెషల్ బస్సులు ఏర్పాటు, ప్రయాణకులకు సురక్షితమైన ప్రయాణం ఎలా కల్పించాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆయన వివరించారు.

అన్నమయ్య జిల్లాలో డిపోలు, బస్సుల వివరాలు తెలపండి?

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఐదు డిపోలున్నాయి. మదనపల్లి-1, మదనపల్లి-2, పీలేరు, రాజంపేట, రాయచోటి. జిల్లాలో మొత్తం 494 బస్సులు ఉన్నాయి. ఇందులో మదనపల్లి -1 ఆర్‌టిసి 87,హైర్ బస్సులు 26, మొత్తం 113 ఉన్నాయి. మదనపల్లె - 2 లో ఆర్‌టిసి 69, హైర్ బస్సులు 15, మొత్తం 84 ఉన్నాయి. పీలేరులో అర్‌టిసి 66,హైర్ బస్సులు 24, మొత్తం 90 బస్సులున్నాయ. రాజంపేట డిపోలో ఆర్‌టిసి 48,హైర్ బస్సులు 31, మొత్తం 79, రాయచోటిలో ఆర్‌టిసి87, హైర్ బస్సులు 41, జిల్లా వ్యాప్తంగా మొత్తం 128 బస్సులున్నాయి.

జిల్లాకు కొత్త బస్సులు ఏమైనా వచ్చాయా?

అన్నమయ్య జిల్లాకు కొత్తగా 37 బస్సులు వచ్చాయి. ఆర్‌టిసి 15,హైర్ బస్సులు 22 వచ్చాయి. ఇందులో మదనపల్లి-1 కి 7,హైర్ బస్సులు 5 మొత్తం 12,పీలేరు డిపోలో ఆర్టీసీ 1,హైర్ బస్సులు 7,మొత్తం 8, రాజంపేటకు హైర్ 4 బస్సులు మాత్రమే వచ్చాయి. రాయచోటికి ఆర్‌టిసి 4, హైర్ బస్సులు 4, మొత్తం 8 బస్సులు వచ్చాయి.

జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు బస్సులు ఏర్పాటు చేశారు?

అన్నమయ్య జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు మొత్తం 18 సర్వీసులు నడుస్తాయి. బెంగళూరు 9, చెన్నై 3, బళ్లారి 2, హైదరాబాద్ 4, సర్వీస్‌లు నడుపుతున్నాం.ఇందులో మదనపల్లి- 1 నుంచి బెంగళూరుకు 3, హైదరాబాద్కుఉ 4, బళ్లారి 1 మొత్తం 8 నడుస్తున్నాయి. మదనపల్లి - 2 నుంచి చెన్నై కి 1, పీలేరు నుంచి బెంగళూరుకు 3, చెన్నైకి 1, మొత్తం 4, రాజంపేట నుంచి బెంగళూరుకు 2, రాయచోటి నుంచి బెంగళూరుకు 1, చెన్నైకి 1, బళ్లారి 1, వేలూరు మొత్తం 4 బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి.

సంక్రాంతి పండుగ సందర్భంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశారా?

సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 141 స్పెషల్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచాం. ఏర్పాటు చేయడం జరిగింది. రాయచోటి డిపో నుండి 28, రాజంపేట డిపో నుండి 29, మదనపల్లె -1 డిపో నుండి 51, మదనపల్లె -2 డిపో నుండి 10, పీలేరు డిపో నుండి 23 బస్సులను ఏర్పాటు చేశాం. సంక్రాంతి పండగా సందర్భంగా ప్రయాణకుల నుండి ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు వసూలు చేయకుండా స్పెషల్ బస్సులను నడుపుతున్నాం.

జిల్లా కేంద్రంలో ప్రయాణికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

జిల్లా కేంద్రంలో ప్రయాణికుల సదుపాయాలు కోసం తాగు నీరు, కుర్చీలు, ఫ్యాన్లు, టీవీలు, బాత్రూంలు, క్యాంటీ న్, పార్కింగ్, రిజర్వేషన్ కౌంటర్ కార్గో వంటి సదుపాయాలను ఏర్పాటు చేశాం.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడు కల్పిస్తున్నారు?

మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలో ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

కండక్టర్ డ్రైవర్లు ఎంతమంది ఉన్నారు? సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

జిల్లా వ్యాప్తంగా 808 మంది డ్రైవర్లు, 833 మంది కలెక్టర్లు ఉన్నారు. జిల్లాలో ఎటువంటి సిబ్బంది కొరత లేదు.

ఆదాయం కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఆర్‌టిసి స్థలాలను లీజుకి ఇవ్వడం, బస్ స్టేషన్‌లలో ఖాళీగా ఉన్న స్టాళ్లకు టెండర్లు పిలవడం, తక్కువ ఆదాయం వచ్చే సర్వీసులను క్రమబద్ధీకరించడం, లేదా కార్గో ఆదాయంపెంచుతున్నాయి. పోలీస్, ట్రాన్స్‌ఫోర్టు డిపార్టుమెంటు వారితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టి ఆర్‌టిసిని బలోపేతం చేయడం ద్వారా ఆదాయం పెంచుకోవడానికి చర్యలు చేపట్టడుతున్నాం.

ప్రయాణికులకు సలహాలు, సూచనలు ఏమైనా ఇవ్వాలనుకుంటున్నారా?

ఆర్‌టిసిలో ప్రయాణం సురక్షితం , సుఖమయం, శుభప్రదం కావునా ప్రయాణికులు అందరూ ఆర్టిఇసి బస్సులలో ప్రయాణించాలి. ఆదరించి సంస్థను బలోపేతం చేయాలి. ఆర్‌టిసి బస్సులో ప్రయాణం వల్ల జాగ్రత్తగా వారి వారి గమ్యానికి చేరుకోవచ్చు.

అసమానత్వానికి మూలమైన కులాన్ని నిర్మూలించాలి

'బాస్' వ్యవస్థాపకులు పి.టి.ఎం.శివప్రసాద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారతీయ సమాజంలో కుల,వర్ణ, లింగ అసమానత్వానికి మూల కారణమైన కులవ్యవస్థను నిర్మూలించాలని భారతీయ అంబేద్కర్ సేన 13 వ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన 'కుల నిర్మూలనా చైతన్య సభలో వ్యవ స్థాపకులు పిటిఎం శివప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కాలనీగేట్ సమీపంలోని అంబేద్కర్ ప్రాంగణంలో 'కుల దహనం' కుల నిర్మూలన చైతన్య సభను నిర్వహించారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభలో ఆలపించిన కులదహనం పాటలు, కర్నాటక నృత్య బృందం ప్రదర్శించిన నృత్యాలు సభ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ 'కులం పునాదుల మీద ఒక జాతిని కానీ, నీతిని కానీ నిర్మించలేరన్న అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం ఆయన మనుస్మృతి అసమానత్వాన్ని 1927లో దహనం చేసినట్టే చాతుర్వర్ణ అసమానత్వ చిహ్నాన్ని నేడు దగ్ధం చేస్తు న్నామన్నారు. సుప్రసిద్ధ రచన కుల నిర్మూలనలో 'మీరు ఏదిక్కుకి వెళ్లినా మిమ్మల్ని కులం అనే భూతం వెంటాడుతుందని' చెప్పిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించిన చూపుడు వేలు బాటలో భారతీయ అంబేద్కర్ సేన తన 13 సంవత్సరాల ప్రస్థానాన్ని కొనసాగిస్తూ వస్తోందన్నారు. ఈ దేశంలోని అన్ని రకాల సామాజిక ఆర్థిక రాజకీయ అసమానత్వం, దోపిడీలను మనుస్మృతి రూపకల్పన చేసిన వర్ణ వ్యవస్థ ద్వారా ఏర్పడిన నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ మాత్రమే కారణమని మహనీయులు బుద్ధుడు సామ్రాట్ అశోకుడు, భక్తి విప్లవ సంస్థలు బసవన్న, కబీర్, రవిదాస్, శ్రీపోతులూరి వీరబ్రహ్మం, యోగి వేమన, మహాత్మ పూలే, పెరియాల్, డాక్టర్ అంబేద్కర్, కులాన్ని నిర్మూలించు, సమాజాన్ని ఏకం చేయాలన్న మాన్యవర్ కానీరాం ఆశయాల సాధనకు బాస్ రాజులేని సైద్ధాంతిక ఆచరణ పోరాట రూపాల్లో పోరాడుతుందన్నారు. కుల నిర్మూలన జరగనిదే ఆర్థిక సామ్యవాదం రాదని సామజిక, కుల, రాజకీయ ఉద్యమాలు గురించి ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కులవ్యవస్థ చాతుర్వర్ణ వ్యవస్థకు ప్రతీకగా ఉన్న బొమ్మను సభికులు దగ్ధం చేశారు. కార్యక్రమం లో జానపద అకాడమి గొల్లపల్లి శివప్రసాద్, బహుజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాళెం శ్రీనివాస్, ప్రజాకవి పోతుబోలు రెడ్డెప్ప, ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త మొండెం శ్రీనివాసులు, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ ఉలగాథన్ గణపతి, బాస్ రాష్ట్ర కార్యదర్శి రమణ, పల్లం తాతయ్య, కోశాధికారి రమణ, జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, మైనార్టీ నాయకులు పీర్‌బాషా, కృష్ణ, రవికిరణ్, సూరి, జన ఆంధ్ర, కర్నాటక కు చెందిన బాస్ సభ్యులు పాల్గొన్నారు.



కుల దహానానికి సంఘీభావం తెలుపుతున్న బాస్ సభ్యులు



వెంకయ్యస్వామి గుడి సమీపంలో గుంతలమయంగా ప్రధాన రహదారి

సంక్రాంతి వచ్చింది..
రహదారిలో గుంతలు యథాతథం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గత ఏడాది రాష్ట్రంలోని ప్రధాన రహదారుల్లో గుంతలను సంక్రాంతి పండుగలోగా మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించిన పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయి. తిరుపతి-కడప ప్రధాన రహదారిలో రైల్వేకోడూరు మండలం కుక్కల దొడ్డి నుంచి సెట్టిగుంట, మాధవరం పోడు, కోడూరు, ఓబులవారిపల్లి పుల్లంపేట, రాజంపేట వరకు రహదారిలో ఎక్కువగా గుంతల మయంగా ఉంది. రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు పడడం వలన ఎన్నో ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ అధికారులలో మాత్రం ఎలాంటి చలనం లేదు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట తప్పారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలు మరమ్మతులు చేపట్టి ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-పీలేరు

సంక్రాంతి పండుగను అందరూ కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపు కోవాలని, పండుగ మాటున ఎవరైనా కోడిపందేలు, పేకాట, మరి ఏ ఇతర అసాం ఘిక కార్యక్రమాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని అర్బన్ సిఐ యుగంధర్ హెచ్చరించారు. పీలేరు పట్ట ణంలో పాటు మండలంలో తమ సిబ్బంది సాధారణ దుస్తుల్లోనూ, యూని ఫామ్ లోనూ పర్యటిస్తుంటారని తెలిపారు. కొంతమంది పర్మిషన్ తీసు కున్నా మం టూ మిమ్మల్ని మోసగించే ప్రయత్నం చేస్తారని అన్నారు. అలాంటి వారి మాట లు విని ఎవరు మోసపోవద్దని తెలిపారు. పండుగ సమయంలో అనవ సరంగా కేసులలో ఇరు క్కొని ఇబ్బందులు పడవద్దని, మీ కుటుంబాలను ఇబ్బం దులకు గురి చేయవద్దని సూచిం చారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. **కలకడ :** కోడి పందేలు, పేకాట ఆటలపై ఉక్కుపాదం మోపినట్లు ఎస్ఐ రామాంజనేయులు పేర్కొన్నారు. కలకడ సిఐ గురునాథ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడిపందేలు, పేకాట, ఇతర అసాం ఘిక కార్యకలా పాలు నిర్వహిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలా పాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమన్నారు. కొందరు యువకులు జూదాలకు బానిసలె కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయములో, పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు.ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా,ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన కలకడ పోలీసులకు లేదా, డయల్ 100/112, 9440900713 నంబర్‌లకు గాని ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ పేర్కొన్నారు.

ఎపి సెట్‌లో క్వాలిఫైని అర్హతగా పరిగణించాలి

ప్రజాశక్తి - చాపాడు

ఎపి సెట్-20024లో ఎవరైతే అర్హత సాధించారో వారిని డిఎల్-2023 నోటిఫికేషన్ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 2023 డిసెంబర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల భర్తీ నిమిత్తం అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే డిగ్రీ అధ్యాపకుల నోటిఫికేషన్ అనేది స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించిన తర్వాత ఇవ్వవలసి ఉండగా అలా జరగలేదు. అప్పటి పరిస్థితుల కారణంగా 2022, 2023 రెండేళ్లపాటు ఎలాంటి సెట్ పరీక్ష జరగలేదు. అయితే ఫిబ్రవరి 2024లో ఎపి సెట్ ప్రకటన జారీ చేసి ఏప్రిల్ నెలలో పరీక్షను నిర్వహించారు. ప్రస్తుతం వారిని దరఖాస్తు చేసుకునేందుకు అనర్హులుగా ప్రకటించారు. దీంతో నిరుద్యోగులు తమను అర్హులుగా గుర్తించాలని కోరుతున్నారు.

రోడ్లపై మురుగు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె గ్రామంలోని ఆయా ప్రాంతాల్లో రోడ్లపై మురుగు నీరు ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని ఎంపిటిసి కటిక చంద్రశేఖర్, మణి గోపాల్‌రెడ్డి కోరారు. పాతహాల్ వీధిలో రోడ్లపై వహిస్తున్న మురుగు నీటిని ఆదివారం వారు పరిశీలించారు. కాలువల్లో చెత్తను తొలగించక పోవడంతో మురుగు రోడ్లపై ప్రవహిస్తున్నట్లు ఆ ప్రాంత ప్రజలు ఎంపిటిసిల దృష్టికి తెచ్చారు. ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోతున్నట్లు ప్రజలు వాపోయారు. పంచాయతీ అధికారులు ఆయా ప్రాంతాలను పరిశీలించి, మురుగు నీరు రోడ్డుపై ప్రవహించకుండా చూడాలని కోరారు. పంచాయతీలో సిబ్బంది ఉన్నప్పటికీ పారిశుధ్యం మాత్రం చాలా అధ్వానంగా ఉందన్నారు. వ్యాధులు సోకకుండా పారిశుధ్య పనులను అధికారులు సిబ్బందితో చేయించాలని కోరారు.

రచయితల మహాసభలకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఖాజీపేట

ఈ ఏడాది ఫిబ్రవరి 8, 9 తేదీల్లో జిల్లా రచయితల మహాసభలు జరగనున్నాయని రచయితల సంఘం అధ్యక్షులు మూల మల్లికార్జునరెడ్డి ఆది వారం తెలిపారు. ఈ మహా సభలకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సివి నాగార్జునరెడ్డి రానున్నారని ప్రతినిధులు తెలిపారు. ఆ మేరకు ఆదివారం గండికోటలోని ఆయన స్వగ్రా మానికి వెళ్లి కలిసి ఆహ్వానించినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సంఘం పూర్వ సభ్యులు తవ్వా వెంకటయ్య, సభ్యులు వెళ్లా వెంకటేశ్వర ఆచారి పాల్గొన్నారు.

ఊరికి వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మొదటి పండుగ సంక్రాంతిని అందరం సంతోషంగా జరుపు కుందామని పులివెందుల డిఎస్‌పి సాకే మురళి నాయక్ కోరారు. ఆదివారం ఆయన అర్బన్ పోలీస్‌స్టేషన్లో విలేకరుల సమా వేశంలో మాట్లా డుతూ గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు కాక్ ఫైట్, పేకాట, మట్కాకు సంబంధించి 140 కేసులు నమోదు చేశామ న్నారు. రూ.25 లక్షల పైచిలుకు నగదును సీజ్ చేశామన్నారు. సంక్రాంతి మూడు రోజుల పండుగను సంతోషంగా ప్రజలు జరుపుకోవాలని ఆయన ఆకాం క్షించారు.

సుప్రీంకోర్టు తీర్పు సీనియర్ సిటిజన్ల జీవితాలకు భరోసా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సుప్రీంకోర్టు తీర్పు సీనియర్ సిటిజన్స్‌కు వరమని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మదనపల్లె జిఆర్‌టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సమావేశం మునిగోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యదర్శి ఇన్‌ఛార్జి వియం.నాగరాజు, కోశాధికారి ఉస్మాన్, గౌరవాధ్యక్షులు డాక్టర్ మునిరత్నమయ్య, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్, ఆర్గనైజర్ కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు, వయోవృద్ధుల ఆస్తులను పిల్లలకు రాసి ఇచ్చిన కూడా వారు తల్లిదండ్రులను సక్రమంగా సంరక్షించకుంటే ఆ అస్తులను తిరిగి తల్లిదండ్రులకే చెందుతుందని కోర్టు వెల్లడించిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, తిమ్మయ్య, ధనలక్ష్మి, మనోరమ, డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, ప్రొఫసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

చలితో వణుకుతున్న పల్లెలు

- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- చలి మంటలతో సేద తీరుతున్న ప్రజలు

ప్రజాశక్తి-వీరబల్లి

వామ్మో..చలిపులి మండలంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తక్కువగా నమోదవు తుండడంతో గత పది రోజులుగా చలి తీవ్రత ఎక్కువైంది. ముఖ్యంగా రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో సాయంత్రం నుంచే చలి మొదలై, ఉదయం పది గంటలు వరకు వణుకు పుట్టిస్తోంది. పొగ మంచు ఎక్కువగా ఉండడంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఉదయం 10 గంటలకు దాటితే గాని సూర్యుడు కనిపించిన పరిస్థితి నెలకొంది. పిల్లలు వృద్ధులు, చలికి తట్టుకోలేక దుప్పట్లు కప్పుకుం టున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెప్తున్నారు. మండల వ్యాప్తంగా వీరబల్లి, వంగిమళ్ళ, డి.రాచపల్లి, పెద్దివీడు, సోమవరం, సంఘంవాండ్లపల్లి, మట్లి, ఒదివీడు, గడికోట, గురప్ప గారిపల్లి, సానిపాయి, తాటికుంటపల్లి, గ్రామాలపై చలి పంజా విసిరింది. జనాన్ని గజ గజ ఉనికిస్తోంది. గ్రామాల్లో చలికి తాళలేక చలిమంటలు వేసుకొని ప్రజలు సేద తీరుతున్నారు.



వీరబల్లిలో అలుముకున్న పొగమంచు

పిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి

చలికాలంలో పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి. పొగ మంచు ప్రభావంతో గాలిలోని కాలుష్యం పైకి వెళ్ళదు. ఉదయం కాలినడకన వెళ్లేవారు దీని బారిన పడి శ్వాస కోసం వ్యాధులకు గురి అవుతారు. సూర్యుడు వెలువడినప్పుడు ఎండ కాసాకే వాకింగ్‌కు వెళ్లడం.. లేదంటే సాయంత్రం సమయంలో వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలి. ఉదయం నడకకు వెళ్లాలి అనుకుంటే అన్ని దుస్తులు, చేతి గ్లోజులు, ముక్కు చెవి, మూసే విధంగా మంకీ క్యాప్ ధరించడం వల్ల చల్లదనం నుంచి కాపాడుకోవచ్చు బయట చలి పెరిగితే.. మన దేహం కూడా అందుకు అనుగుణంగా సన్నద్ధమవుతోంది. బయట నమోదయ్యే ఉష్ణోగ్రతలతో బ్యాలెన్స్ చేసుకోవటానికి శరీరంలోనూ వేడి ఉత్పత్తి అవుతుందో. తీవ్రమైన చలికి గురైతే శరీరంలో ఉత్పత్తి అయ్యే వేడితో పోలిస్తే కోల్పోయేదే ఎక్కువ అవుతుంది. దీంతో శరీరం పూర్తిగా చల్లబడిపోతుంది. చలిగాలుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, విభిన్న ప్రతిభావంతులు, మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్నారులను కూడా చలిగాలులకు బయట తిప్పకూడదు. ఎక్కువ రోజులు జలుబు, ఫ్లూ, ముక్కు నుంచి రక్తం రావటం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి.

-మండల ప్రాథమిక వైద్యులు డాక్టర్ మనీషా, వీరబల్లి

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



వివేకానందుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె అర్బన్ : స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని ఆయన యువతకి ఆదర్శమూర్తిగా నిలిచిన తీరును స్మరించుకుంటూ మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వైభవంగా యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, టిడిపి నాయకులు, కార్యకర్తలు వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. యువతలో ఉత్సాహం, నైతికత మరియు సమాజ సేవా భావాన్ని పెంపొందించే విధంగా వారి మార్గదర్శకతను అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలో ప్రజలకు స్వామి వివేకానంద వారు పేర్కొన్న జీవిత సూత్రాలను పాటిస్తూ, సమాజంలో మంచి మార్పులు తెచ్చే అవకాశాలు ఉంటాయని, యువతీ యువకుల కృషి అత్యంత కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నాదెళ్ల శివన్న, గుత్తికొండ త్యాగరాజు, బెల్లె రెడ్డిప్రసాద్, డ్యాన్స్ రెడ్డెప్ప, కంచర్ల మల్లికార్జున నాయుడు, కోన భాస్కర్, జయచంద్ర, ఆదెప్ప, పసుపులేటి వినోద్ కుమార్ పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఉపాధ్యాయుడు రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ యువతకి స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ప్రతిష్టను విశ్వ వ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద 163 వ జయంతి వేడు కలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున వివేకానందుని సూక్తులు, వారి గొప్పతనం గురించి వివరించారు. వివేకానందుని జీవితం నేటి యువతకి ఆదర్శమని నేటి యువత వారి అడుగుజాడల్లో నడిచి దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట : స్థానిక నగర పంచాయతీ పరిధిలోని వాకర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యన్.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరిం చుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చికాగోలో జరిగిన సర్వమత మహాసభల్లో భారతీయ ధర్మాన్ని,కీర్తి ప్రతిష్టల్ని విశ్వవ్యాప్తం చేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

అన్నమాచార్యలో..

రాజంపేట అర్బన్ : అన్నమాచార్య యూనివర్సిటీలో ఆదివారం స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని నేషనల్ యూత్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల టచ్ టోన్ విభాగం వారు కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సి ఎస్‌సి ద్వితీయ సంవత్సరం విద్యార్థి టి.చందన ప్రథమ బహుమతి గెలుపొందారు. ద్వితీయ బహుమతిని కె.షకీబ్ అహ్మద్ తృతీయ సంవత్సరం విద్యార్థి ఎఐ ఎంఎల్ నుంచి గెలుపొందారు. తృతీయ సిఎస్‌సి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పి.కుషీదా గెలుపొందారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వి ద్యార్థు లకు అన్నమాచార్య యూనివర్సిటీ చాన్సలర్ సి.గంగిరెడ్డి సర్టిఫికెట్లు, బహు మతిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకా నందుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన బాటలో నడుచు కుని జీవితంలో ఉన్నతగా శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ, కళాశాల వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎన్.మల్లిఖార్జు నరావు, డాక్టర్ బి.బాల నాగేంద్రప్రసాద్, హెడ్ అఫ్‌ది డిపార్ట్మెంట్ హ్యూ మానిటీస్ అండ్‌సైన్సెస్, కో-ఆర్డినేటర్ పి.విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



రాజంపేట : గెలుపొందిన విద్యార్థులతో కళాశాల చైర్మన్ గంగిరెడ్డి

వైభవంగా సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో కరస్పాండెంట్

ప్రజాశక్తి-పీలేరు

భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలకు అద్దం పట్టే ప్రధాన పండుగల్లో సంక్రాంతి పండుగ ఒకటని శ్రీభువన విద్యాలయం కరస్పా ండెంట్ ఉమా రమాదేవి తెలిపారు. పీలేరు - చిత్తూరు మార్గంలోని శ్రీభువన విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యాలయం ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యాలయం ఆవ రణం మొత్తం విద్యార్థులు రకరకాల ముగ్గులతో నింపేశారు. కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపల్ గోవులకు ఆహారాన్ని అందించారు. గొబ్బెమ్మలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భోగి మంటలు వేసి అందరికీ పొంగళ్ళు పంచిపెట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి జానపద నృత్యాలు, కోలాటాలు వేశారు. ఈ సందర్భంగా విద్యాలయం కరస్పాండెంట్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాలు ధాన్యరాసులు, కొత్త అల్లుళ్ళు, కోడళ్ళ సందడితో నిండి ఉంటాయన్నదే సంప్రదాయమని అన్నారు. ముఖ్యంగా తెలుగువారికి సంక్రాంతి ఓ పెద్ద పండుగని, దీన్ని అం దరూ సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం మన సంస్కృతి, సంప్రదాయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంప్రదాయ దస్తుల్లో విద్యార్థులు



సంక్రాంతి పురస్కారాలను అందుకుంటున్న మురళీధర్ రాజు, వినాయక ప్రకాశం

కవులకు సంక్రాంతి పురస్కారాలు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరుకు చెందిన పలువురు కవులు ప్రతిష్టాత్మక సంక్రాంతి పురస్కారాలను అందుకున్నారు. ఆదివారం చిత్తూరు జిల్లా రచయితల సంఘం, యంవి కేశవరెడ్డి మెమోరియల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో సంక్రాంతి సంబ రాలు-2025 జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి సంక్రాంతి పురస్కారాలతో సన్మానించి సత్కరించారు. పీలేరులో "తెలుగు భాషా సమితి" ఏర్పాటు చేసి, తెలుగు భాషాభివృద్ధికి కృషి, అనేక కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్న పద్య కవి జలకనూరి మురళీధర్ రాజు, మరో రచయిత, తలుపుల సచివాలయ విద్యాసంక్షేమ సహాయకులు వినాయక ప్రకాశం, వీరితో పాటు పీలేరుకు చెందిన విశ్రాంత మండల డిప్యూటీ తహశీల్దారు వెంకట శేషయ్య, బడబాగ్ని శంకర్ రాజు, తదితరులకు సంక్రాంతి పురస్కా రాలు ప్రధానం చేశారు. వీరికి చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, మాజీ రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, వివి గిరి మనవడు సుబ్ర హ్మణ్యం శర్మ, కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎంవి శ్రీధర్ రెడ్డి, చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గిరిధర్, కార్యదర్శి సహదేవ నాయుడు చేతులమీదుగా జ్ఞాపిక, ప్రశంశా పత్రాలను అందించారు.

గంగమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలో వెలసిన అనంతపురం గంగమ్మ తల్లి జాతర జాతర ఏర్పాట్లపై ఆలయ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు అర్చకులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయ లసీమ జిల్లాలోని ప్రసిది ధ్గాంచిన గంగమ్మ జాతర తిరుణాల ఫిబ్రవరి 28 మహాశివరాత్రి పండుగ నుంచి మార్చి 2 తేదీ వరకు మూడు రోజులు ఘనంగా జరుగుతుందని అన్నారు. ఈ జాతరకు జిల్లాస్థాయి అధికారులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి జాతర ఏర్పాట్లు జిల్లా అధికారులు పర్యవేక్షణ జరుపుతారని అన్నారు. గంగమ్మ తల్లి దేవస్థానం లకు పెయింటింగ్, లైటింగ్ నక అంచనాలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. అనుమతులు రాగానే పనులు పనులు మొదలు పెడతామని, ఆలయంలో ఏవైనా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తేవాలని సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. భక్తులకు మెరుగైన సేవలు అదించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఇఒ శ్రీనివాసులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



మావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు



నగదు, ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సౌమ్యనాథ్

కౌండిన్య స్కాలర్‌షిప్‌కు ఎంపికైన సౌమ్యనాథ్

ప్రజాశక్తి-కలకడ

రాష్ట్రంలో ప్రతిష్టత్మకమైన కౌండిన్య స్కాలర్‌షిప్‌కు మండలంలోని కదిరాయ చెరువు గ్రామానికి చెందిన గౌరవం సౌమ్యనాథ్ ఎంపిక అయినట్లు ట్రస్ట్ చైర్మన్ ఎం.వి నారాయణ తెలిపారు. ఇంజినీరింగ్‌లో సెమిస్టర్ లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వీరికి ఐదు వేల రూపాయల నగదు బహుమతి,ప్రశంసా పత్రాన్ని గుంటూరులో అందించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థులందరికీ తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ వారు తెలిపారు.



సుకుమార్‌రెడ్డికి పూలబొకేను అందిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

వైసిపి అధికార ప్రతినిధి 'పంజం'కు సన్మానం

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

వైసిపి అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధిగా సీనియర్ నాయ కులు పంజం సుకుమార్ రెడ్డిని, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా వెలగ చర్ల శివారెడ్డిని, నియ మించి న సందర్భంగా ఆదివారం వైసిపి కార్యాలయంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ కేటా యించిన పార్టీ పదవులకు న్యాయం చేసి కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామి రెడ్డి ద్వజారెడ్డి, గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి, వెంకటసుబ్బయ్యనాయుడు, జడ్‌పిటిసి రత్నమ్మ, పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డికి ఆహ్వానపత్రిక ఇస్తున్న ఉరుసు కమిటిసభ్యులు

ఉరుసు మహోత్సవాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని పాపేపల్లె పంచాయతీ,పి.తురకపల్లెలో ఈనెల 19,20 తేదీలలో నిర్వహించతలపెట్టిన ఉరుసు మహోత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆహ్వానించారు. ఆదివారం ఎమ్మెల్యేని వారి స్వగ్రామం యర్రతి వారిపల్లెలో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఎమ్మెల్యే ఉత్సవాల నిర్వహ ణకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు ఉరుసు ఉత్సవాలకు తప్ప కుండా హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 19న గంధం, 20న ఉరుసు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ కార్మికుల అభ్యున్నతే లక్ష్యం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

విద్యుత్ కార్మికుల అభ్యున్నతే తమ లక్ష్యం అని తెలుగునాడు విద్యుత్ యూనియన్ పులివెందుల డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లేటి రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సింహాద్రిపురంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్న జేఎల్ఎం గ్రేడ్-2, సబ్ స్టేషన్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

తెగేందుకు సిద్ధంగా విద్యుత్ తీగ

ప్రజాశక్తి - వేముల

వేముల నుంచి బచ్చయ్య గారిపల్లె మీదుగా తహశీల్దార్ కార్యాలయం పక్కన నుంచి మీదిపెంట్లకు వెళ్లే రహదారిలో ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ ఒంటిపోగుతో తెగిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇది చాలా ప్రమాదకరంగా ఉందని ఆ రహదారిలో వెళ్లే రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. విద్యుత్ ఉన్నప్పుడు లైన్ తెగితే పెను ప్రమాదం చోటుచేసుకుంటుందని హడలి పోతున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధి కారులు స్పందించి లైన్‌ను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

క్రైం కార్నర్

దాడి కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మద్యానికి డబ్బు ఇవ్వలేదన్న కారణంతో స్నేహితుడిపై కత్తితో దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు ఒకటో పట్టణ సిఐ ఎరిషావల్లి తెలిపారు. సిఐ కథనం మేరకు.. పట్టణంలోని ఈశ్వరమ్మ కాలనీకి చెందిన జగదీష్ వైకుంఠ ఏకాదశి పర్వదినం, శుక్రవారం స్థానికంగా ఉన్న రాగిమాను వద్దకు వెళ్లాడని అన్నారు. అక్కడే ఉన్న స్నేహితుడు నారాయణను పలకరించి మద్యానికి డబ్బు ఇవ్వాలని అడిగినట్లు తెలిపారు. తన వద్ద లేదని చెప్పడంతో ఇద్దరి మధ్య మాటా.. మాటా పెరిగిందన్నారు. ఆగ్రహించిన జగదీష్ తన వద్ద ఉన్న కత్తితో నారాయణపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని చెప్పారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి ఆంధ్ర సరిహద్దు, కర్నాటక రాష్ట్రం రాయల్పాడులో జరిగింది. రాయల్పాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి పట్టణం కట్టకిందపాలెం కు చెందిన పి.ఆర్.ప్రకాష్(55) స్థానికంగా ఓ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అదే ఊరికి చెందిన అశోక్ నగర్‌లో ఉండే ఆనంద్‌తో కలిసి కారులో శనివారం బెంగళూరుకి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని ఆదివారం రాత్రి మదనపల్లె మీదుగా తిరుపతికి బయల్దేరారు. మార్గమధ్యంలోని రాయల్పాడు సరిహద్దులో ఎదురుగా వచ్చిన మరో కారు వీరిని ఢీకొనడంతో ప్రకాష్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితికి చేరుకున్న ఆనంద్‌ను 108లో మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉండడంతో చెన్నైకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయల్పాడు పోలీసులు తెలిపారు.